క్లుప్తంగా

దామెరలో బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలి


మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దామెర : మండల కేంద్రంలో బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళ వారం హనుమకొండలోని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడు తూ..తొమ్మిదేళ్లుగా దామెర మండల కేంద్రం గా కొనసాగుతున్న, ఇప్పటికి బ్యాంకింగ్ లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. గతంలో ఉన్న ఆం ధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు నక్సలైట్ల బెదింపుల కారణంగా వరంగల్ పట్టణానికి తరలించారని గుర్తు చేశారు. ప్రస్తుతం దామెర మండలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్‌తోపాటు కీలక ప్రభుత్వ శాఖలు ఉన్నప్ప టికీ బ్యాంక్ లేకపోవడంతో వల్ల లాదెళ్ల, కోగిల్వాయి, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగులాపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు డ్వాక్రా సంఘాల సభ్యులు, చిన్న వ్యాపారు లు, పింఛన్‌దారులు. ఉద్యోగులు బ్యాంకు సేవ లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే మండల కేంద్రంలో బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలని లీడ్ బ్యాం కు మేనేజర్ శ్రీనివాస్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముల్క ప్రసాద్, బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి 'పొన్నం' రాక

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండ లాల పర్యటనకు నేడు(బుధవారం) రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొనున్నట్లు వెల్లడించారు. అధికారులు, రైతులు అధికసం ఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

రేపు వాహనాల వేలం

పరకాల : పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలకు రేపు (గురువారం) 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ పి.తాతాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు పరకాల ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనం ధరపై 50 శాతం డిపాజిట్‌గా చెల్లించి వేలంలో పాల్గొ నాలని కోరారు.

కన్న కొడుకును కడతేర్చిన తండ్రి

- పెళ్లిరోజు వేడుకల్లో గొడవ
- రేపాకపల్లిలో విషాదం


రక్తపు మడుగులో ఓదెలు


ఓదెలు (ఫైల్)

రేగొండ: తలపై రోకలి బండతో కొట్టి కన్న కొడు కును తండ్రి కడతే ర్చిన ఘటన మండ లంలోని రేపాకప ల్లిలో మంగళవారం ఉదయం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేపాకపల్లి గ్రామానికి చెందిన కాసం మొండయ్య, సారమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నాడు. కొడుకు ఓదెలు (35) 108 వాహనం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఓదెలుకు పరకాల మండ లానికి చెందిన దేవితో 14 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. పెళ్లైన కొన్ని సంవత్సరాల నుంచి కోడలితో మొండయ్య అసభ్యంగా ప్రవర్తించే వాడు. ఈ విషయంలో పలుమార్లు పెద్ద మను షుల సమక్షంలో పంచాయతీ జరిగినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ విషయంలో తండ్రీ కొడుకుల మధ్య గొడవలు జరుగుతుం డేవి. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఓదెలు పెళ్లి రోజు వేడుకలు చేసుకుంటుండగా తండ్రీ కొడుకుల మధ్య గొడవ జరిగింది. చుట్టుప క్కల వారు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమ నిగింది. కానీ ఎలాగైనా కొడుకును అడ్డు తొల గించి కోడలిని దక్కించుకోవాలనుకున్నాడు. మంగళవారం ఉదయం ఓదెలు తన ఇంటి ఆవ రణలో నిద్రిస్తుండగా తలపై రోకలిబండతో కొట్టగా తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృ తిచెందాడు. నిందితుడు రేగొండ పోలీస్‌స్టేషన్ లో లొంగిపోయినట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేష్ పరిశీలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ


నందకిశోర్ ఎంపీసీ (986)
రాహుల్ బైపీసీ (980)

వేలేరు : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని గురుకుల కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 57 మంది, సెకండియర్‌లో 53 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో నందకిశోర్ (986), బైపీసీలో రాహుల్ (980), ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.సాయి గణేష్ (464), బైపీసీలో సుశాంత్ (420) మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ సెకండియర్ ఎం పీసీలో రక్షిత (912), బైపీసీలో బి.స్వాతి (968), ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో అక్షయ (447), బైపీసీలో షాలోమి (431) మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో పేద విద్యార్థులు..


డి.వినయ్ టి.ప్రణయ కె.గాయత్రి
శ్రావణ్‌కుమార్ జి.మనస్విని సీహెచ్.దివ్య
పోరిక హర్షిత పుట్ట సాత్విక జి.రవళి

కమలాపూర్ : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంగళ వారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యు త్తమ ప్రతిభ కనబర్చారు. ఎంజేపీ బాలికల గురు కుల కళాశాలకు చెందిన టి.ప్రణయ 988/1000 (బైపీసీ), ఎంజేపీ బాలుర గురుకుల కళాశాలకు చెందిన డి.వినయ్ 468/470 (ఎంపీసీ) మార్కులు సాధించారు. ఎంజేపీ బాలుర గురుకుల కళాశాల లో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఎం.శ్రావణ్‌కు మార్ 985/1000 మార్కులు, బైపీసీలో కె.అంజివ రుణ్ (978), సీఈసీలో ఎ.శివశంకర వరప్రసాద్ (918), హెచ్ఈసీలో ఎస్.శ్రీకాంత్ (827), ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో డి.వినయ్ (468/470), బైపీసీలో ఎస్.గణేష్ 429/440, సీఈసీలో జె.విశాల్ 475/500, హెచ్ఈసీలో డి.ప్రణవ్ 439/500 మార్కులు సాధించారు. ఎంజేపీ బాలికల గురుకుల కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కె.జ్యోతి 977/1000, సీహెచ్.వైష్ణవి 976, డి.సాయిలక్ష్మి 975, డి.పూజిత 971, బైపీసీలో టి.ప్రణయ 988/1000, కె.గాయత్రి 983, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో కె.వర్షిత 466/470, కె.అక్షయ, ఎస్.శ్రీవరణి (465), కె.నోమిక (460), బైపీసీలో సీహెచ్.దివ్య, బి.రమ్య 434/440, బి.జోష్న 433 మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జి.మనస్విని 963/1000, మార్త పావణి 962, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి.కీ ర్తన 944/1000, కె.కావ్య (926) మార్కులు సాధిం చారు. ఎంపీసీ ఫస్టియర్‌లో సీహెచ్.దివ్య 466/470, జి.సుష్మప్రియ 456, బైపీసీ విభాగంలో కె.అక్షిత 414/440, జి.అక్షిత (406) మార్కులు సాధించారు. తెలంగాణ మోడల్ కాలేజీలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో పోరిక హర్షిత 961/1000, అల్లెపు రాంచరణ్ (902), బైపీసీలో గుగులోత్ రవళి 954/1000, ధరావత్ శ్రావ్య (944) మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో పుట్ట సాత్విక 465/470, కుర్మిండ్ల నిఖిల (463), బైపీసీలో సం గినేని శ్రావ్య 399/440, బాసిక రమ్య (394) మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో తుమ్మ ప్రణయ్ (887), ప్రథమ సంవత్సరం ఎంపీ సీలో ఉప్పుల సాయిచరణ్ (453) మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి కళాశాలల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ అభి నందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు


ఎ.భానుశ్రీ ఎంపీసీ (450) బూర వరుణ్ ఎంపీసీ (444) డి.పూజ (978)
కె.అంజలి,(420) ఎం.వైష్ణవి ఎస్. ప్రత్యూష

శాయంపేట : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థు లు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కందగ ట్ల కోటేష్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అంకం భానుశ్రీ (450) మార్కులు, బూర వరుణ్ (444) మార్కులు సాధించారు. బైపీ సీ ద్వితీయ సంవత్సరం ఇంజపూరి కావ్య (623) మార్కులు, కొమ్ముల కీర్తన (585) మార్కులు సాధించారు. సీఈసీ ద్వితీయ సంవత్సరంలో మహ మ్మద్ యాశ్రిన్ (723) మార్కులు, వంగరి ప్రవళిక (706) మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో..

ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.రజని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంత్సరంలో 76శాతం, మొదటి సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ద్వితీయ సంవత్సరంలో డి.పూజ (978), ఎం.చై తన్య (968), బి.వెన్నెల (965), పి.హెప్సిబా (908) మార్కులు సాధించగా, ప్రథమ సంవ త్సరం ఎంపీసీలో ఎం.వైష్ణవి (422) ,బైపీసీలో కె.అంజలి, (420) మార్కులు సాధించారు.

ఇంటర్‌లో మెరిసిన విద్యార్థులు


పూజితను సన్మానిస్తున్న మోడల్ స్కూల్ అధ్యాపకులు

ఎల్కతుర్తి : ఎల్కతుర్తి మోడల్ స్కూల్‌లో చదువు తున్న ఇంటర్ మొదటి సంవత్సరంలో 79 మం ది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 26 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో 65మంది ఉత్తీర్ణత సాధిం చారు. సెంకడీయర్‌లో 69మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో సోషల్ వెల్ఫేర్ కాలేజీకి చెందిన బి.కిరణ్మయి ఎంపీసీలో 386 మార్కులు సాధించింది. కేజీబీవీలో ఫస్టియ ర్‌లో 27మంది పాసయ్యారు. సెకండీయర్‌లో 19మంది ఉత్తీర్ణత సాధించారు. మేకల అక్షిత (486), మామునూరి వైష్ణవి (430) మార్కులు సాధించారు. సెకండీయర్‌లో జంపాల కీర్తన (937), ఐశ్వర్య (సీఈసీ) 823 మార్కులు సాధిం చినట్లు ప్రిన్సిపాల్ అనితాదేవి తెలిపారు.

భీమదేవరపల్లిలో..

భీమదేవరపల్లి మండలంలోని వంగర పీవీ రం గారావు బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జి.రాణి(466), ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆర్.అక్షయ(990)మార్కులు సాధించారు. ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బోడ చైతన్య (434), ద్వితీయ సంవ త్సరం బైపీ సీలో పులి పూజిత (982), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవ త్సరం ఎంపీసీలో ఈ. శిరిష(455), ద్వితీయ సం వత్సరంలో ఎంపీసీలో జె.స్వాతి (959), ఎస్ఆ ర్‌టీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సం వత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో సల్లూరి రవ ళి(442), ద్వితీయ సంవత్సరం ఎంఎల్‌టీలో సీతు (944), ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సవంత్సరం ఎంఎల్‌టీలో శ్రీఖర్ (406), ద్వితీయ సంవత్సరం ఎంఎల్‌టీలో త్రివే ణి(943)మార్కులు సాధించారు.


జంపాల కీర్తన


ఐశ్వర్య (823)

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో..

మాందారిపేట శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ఫలితాల్లో విజయదుందుభి మోగించినట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవ త్సరం బైపీసీలో ఎస్. ప్రత్యూష (973), వి.రజని (944)మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.నాగరాణి (420), పి.అపూర్వ (419), బైపీసీలో బి.ఝాన్సీ (400), కె.వర్ష (400), డి.వేద ప్రియ (383) మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా


వి.అక్షయ


ఆర్. స్పందన


ఎస్. వర్షిత


బి.వర్ష


జె.సాత్విక


కె.ఐశ్వర


ఎం.శాలిని


ఎస్.హర్షిని

ఆత్మకూరు : ఇంటర్ ఫలితాల్లో మం డలంలోని జూనియర్ కళాశాలల బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలం లోని గుడెప్పాడులోని పెద్దాపూర్ ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎం పీసీలో వి.అక్షయ (977), ఆర్.స్పందన (965) సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం బైపీ సీలో ఎం.శాలిని (975), బి.వర్ష (973) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె.ఐశ్వర్య (464), జి.అవంతిక (461), సీహెచ్ హర్షిత (460)మార్కులు సాధించారు. అలాగే బైపీ సీలో జె.సాత్విక (436), ఆర్.హర్షప్రియ (431), డి.హర్షిత శ్రీ (431) సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అనిత అభినందించారు.

కేజీబీవీలో..

మండలంలోని తిరుమలగిరి కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇం టర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 100 శాతం, ద్వితీయ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధిం చారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.హర్షిని (967) , బైపీసీలో ఎస్.వర్షిత (980) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో నవ్య (424), ఎంపీసీలో ప్రవళిక (426) మార్కులు సాధించారు. వీరిని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసవి అభినందించారు.

ప్రభుత్వ కళాశాలలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సరం 40 శాతం, ద్వితీయ సంవ త్సరం 64 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సీఈసీ ద్వితీయ సంవత్సరంలో బైగాని వర్షిత (859), మార్త సిద్ధార్థ (759), గోల్కొండ వెంకటేష్ (752) మార్కులు సాధిం చారు. ప్రిన్సిపాల్ బీఎస్ రెడ్డి అభినందించారు.

ఇంటర్మీడియట్‌లో మండల విద్యార్థినులు


ఎం.అక్షయ


సీహెచ్ అశ్విని


ఆర్.యోక్షశ్రీ


ఎస్.నర్మద

ఐనవోలు : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపారు. బైపీసీ మొదటి సంవ త్సరంలో సీహెచ్ అశ్విని 431/440, ఎంపీసీ మొదటి సం వత్సరంలో ఆర్.యోక్షశ్రీ 462/470 మార్కులు సాధించింది. ద్వితీయ సం వత్సరం బైపీసీ ఎస్.నర్మద 984/1000, ఎంపీ సీలో ఎం.అక్షయ 933 మార్కులు సాధించారు. కాగా ప్రతిభ చూపిన విద్యార్థులను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కొటగిరి సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ధర్మసాగర్ కళాశాల..


నవనీత్ గుప్తా ఎంపీసీ (466)


హర్షిత్ సాయి ఎంపీసీ (464)


రిషిక (988)


సాత్విక

ధర్మసాగర్ : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రిషిక (988), మనోజ్ఞ (965), శ్రీధర్ (965), ఉత్తేజ్ రెడ్డి (965), నితిన్ (962) మార్కులు, బైపీసీలో సాత్విక (980), భువన కృతి (976), సౌమ్య (975), అంజన్ కుమార్ (969) మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో నవనీత్ గుప్తా (466), మాచనపల్లి హర్షిత్ సాయి (464), హితేష్ (459), హర్షవర్ధన్ (453), బైపీసీలో సుప్రియ (3960, అక్షర (388) మార్కులు సాధించారు.

పరకాల ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ


ఎన్.ప్రకృతి


జి.వసంత


కొత్తపల్లి రాణి


జ్యోతికుమార్

పరకాల : ఇంటర్ ఫలితాల్లో పర కాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్‌కుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం లో 55 శాతం ఉత్తీర్ణత సాధించగా రెండో సంవత్స రంలో 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడిం చారు. బైపీసీ రెండో సంవత్సరంలో ఎన్.ప్రకృతి(783), బి.సాయిశివ (708) మార్కులు సాధించగా, ఒకేషనల్‌లో ఎం.సాత్విక (459) మార్కులు, ఎంపీ హెచ్‌డబ్ల్యూ(ఎఫ్)లో కొత్తపల్లి రాణి (932), మొదటి సంవత్సరంలో కె.నాన్సీ (473), జె.శ్యా మల (470) మార్కులు, ఎంఎల్‌టీ రెండో సంవత్స రంలో జి.వసంత (921) మార్కులు, ఎంఎల్‌టీ మొదటి సంవత్సరంలో ఆర్.జ్యోతికుమార్ (484) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంపత్‌కు మార్ తెలిపారు.

కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు గోసపడుతుండ్రు


సభాస్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి తలసాని, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, పార్టీ నేతలు బాలమల్లు, సదానందం తదితరులు

- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఎల్కతుర్తి : కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయి గోసపడుతుండ్రని, ఈ క్రమంలో తిరిగి కేసీఆర్ అధికారంలోకి రావాలని కోరుకుంటు న్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల కతుర్తి మండలం చింతలపల్లి సమీపంలో ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్స సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలం గాణను అన్ని రంగాల్లో నంబర్‌వన్ తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశం గర్వించేలా తెలంగాణను తీర్చిదిద్దారన్నారు. ఈక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి తిరిగి కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు వివరించారు. 27న జరిగే రజతోత్సవ సభ మరో కుంభమేళాను తలపించబోతుందన్నారు. అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ కూడా సభ ఏర్పా ట్లను పరిశీలించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ముఠా గోపాల్, ఎమ్మె ల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, గ్యాదరి బాలమల్లు, సదానందం, మహేంద ర్, శ్రీపతి రవీందర్‌గౌడ్, మహేందర్, తంగెడ నగేశ్, మహేందర్, రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

శాయంపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని హెచ్‌ఎం నాగ సుభాషిణి కోరారు. మంగళవారం మండలం లోని మైలారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, ఉపాధ్యా యులు ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సంధ్యారాణి, రమేశ్, అరుణ్‌కు మార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన వీడ్కోలు



కమలాపూర్: వేడుకల్లో ఉపాధ్యాయులు

కమలాపూర్ : మండల కేంద్రంలోని టాకీస్ ఏరియా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మం గళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఐదో తరగతి చదివిన విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలతో పాటు ఇతరత్రా కార్యక్రమా ల్లో ముందుంటారన్నారు. కనీస అభ్యసన సామ ర్థ్యాల సాధనలో విద్యార్థుల తీరును ప్రశంసిం చారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ మండ కళ్యాణి, హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు మధుమిత, సుజాత, ఐఈఆర్పీ స్వప్న, అంగన్‌వాడీ టీచర్ పద్మకుమారి, తల్లిదం డ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి


భూ భారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి పక్కన కలెక్టర్ ప్రావీణ్య

ధర్మసాగర్/వేలేరు : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని స్టేషన్ ఘన్‌పూ ర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మంగళ వారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వ ర్యంలో, వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. రాష్ట్రంలో రెం డు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు,పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరిం చారు. వేలేరు నుంచి పీచర, కొమ్ముగుట్ట వరకు త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ధరణి కంటే మెరుగైనది భూభారతి..

ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. వేలేరు లోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహిం చగా శ్రీహరి మాట్లాడుతూ.. రెవెన్యూ రికార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం భూ భారతి చట్టంతో లభించిందని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడు తూ..భూ భారతి చట్టం ద్వారా మ్యుటేషన్, విరాసత్, భూములు అమ్మడం, కొనడం వంటివి చేసేందుకు సర్వే మ్యాపింగ్ తప్పనిసరి అని అన్నారు. అనంతరం ఆర్డీఓ రమేష్ రాథోడ్ భూ భారతి చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజం టేషన్ ఇచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వేలేరు తహసీల్దార్ హెచ్.కొమి, ఎంపీడీఓ లక్ష్మీప్ర సన్న, ఏఓ కవిత, ఎంపీఓ భాస్కర్, ఏపీఎం జయ సుధ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి


వేలేరు: మాట్లాడుతున్న రాజయ్య

వేలేరు : ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత స్వార్థం కోసం బీఆర్ఎస్ కార్యకర్తలను మోసం చేసిన కడియం శ్రీహరికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎల్కతుర్తి సభకు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే విధంగా నాయ కులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం మద్దెలగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రాజయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల ఇన్‌చార్జ్ భూప తిరాజు, మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మండల కో ఆర్డీనేటర్ గొవింద సురేష్, మాజీ వైస్ ఎంపీపీ సంపత్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, జానీ, రాజు, క్లస్టర్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

సభకు భారీగా ప్రజలు తరలిరావాలి
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి


శాయంపేట : మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

శాయంపేట : ఈ నెల 27 వరంగల్‌లో నిర్వహించ నున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని గోవిందాపూర్, పెద్దకోడె పాక, జోగంపల్లి, మైలారం, శాయంపేట, ఆరెపల్లి గ్రామాల్లో పర్యటించి సభకు జన సమీకరణకు మం గళవారం కార్యకర్తలతో ఆయన సన్నాహక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాయంపే టలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రె స్ ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ చేయకుండా చేతులెత్తేసిందని దుయ్యపట్టారు. వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా ఉంచడం సరికాదని ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కొంత మంది కాం గ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ మీటింగ్‌కు పోతే ఏ పథకాలు రావని భయపెడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి మీటింగ్‌కు తీసుకు రావాలని కార్యకర్తలకు సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పేరుతో నూకలు బియ్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ ఎస్ పార్టీ మండల, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.